SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 296 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 04, జులై 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5



# హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ

- మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
- వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ
- తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- 15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి

2లో

## జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం...

# ఫ్రెషర్స్‌కు చెన్నై స్వర్గధామం!

### అనుభవజ్ఞులకు అత్యధిక జీతాలు అందిస్తున్న నగరంగా హైదరాబాద్

- ఉద్యోగంలో కొత్తగా చేరే ఫ్రెషర్స్‌కు చెన్నైలో బెస్ట్ శాలరీలు
- ఇండీడ్ 'పేమ్యాప్ సర్వే'లో వెల్లడైన కీలక విషయాలు
- ఢిల్లీ, ముంబైలలో జీవన వ్యయానికి సరిపోని జీతాలు
- జీతాల విషయంలో ఐటీ రంగం ఆధిపత్యం యథాతథం

2లో





2లో

## తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు

# కొత్త న్యాయమూర్తులు

- తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు
- సుప్రీంకోర్టు కొలీజియం నుంచి కీలక సిఫారసులు
- ఏపీ హైకోర్టుకు తుహిన్ కుమార్ పేరు ప్రతిపాదన
- తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీల పేర్లు ఖరారు
- జూన్ 2న సమావేశంలో కొలీజియం నిర్ణయం



2లో

## భారత్‌లో

# 2,500 పార్టీలు ఉన్నాయి...

### ప్రధాని మోదీ చెప్పగానే ఆశ్చర్యపోయిన ఘనా ఎంపీలు

- ఆఫ్రికా దేశం ఘనాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- దేశ అత్యున్నత పురస్కారంతో ప్రధానికి ఘన సత్కారం
- ఘనా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం
- ఆఫ్రికా అభివృద్ధికి భారత్ తోడ్పాటునందిస్తుందని హామీ
- ముప్పై ఏళ్ల తర్వాత ఘనా వెళ్లిన భారత ప్రధానిగా గుర్తింపు

# కుప్పంకు ఎయిర్ పోర్టు రానుంది..

### నియోజకవర్గంలో అన్నీ ఏసీ బస్సులే తిప్పుతాం: సీఎం చంద్రబాబు

- కుప్పం నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం
- సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారంపై కేడర్‌కు దిశానిర్దేశం
- పనులు చేయడమే కాదు, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కూడా ముఖ్యం అని స్పష్టీకరణ
- టీడీపీకి నిజమైన బ్రాండ్ కార్యకర్తలేనని, వారి వల్లే పార్టీ నిలబడుతుందని వెల్లడి
- ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకునే నాయకులను ఉపేక్షించేది లేదని తీవ్ర హెచ్చరిక
- కుప్పంలో అన్నీ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు తిప్పుతామని హామీ

ప్రభుత్వ పరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ఎంత ముఖ్యమో, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనతో పాటు పార్టీ కార్యక్రమాలకు తాను సమాన ప్రాధాన్యత ఇస్తున్నానని, ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు కూడా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ టీడీపీ

తరువాయి 2లో






## 'మనబడికి మహా న్యూస్'.. ఛానల్‌ను మెచ్చుకున్న విద్యాశాఖ మంత్రి

- 'మనబడికి మహా న్యూస్' కార్యక్రమాన్ని ప్రశంసించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ పాఠశాలల్లోని సంస్కరణలను చూపించడంపై హర్షం వ్యక్తం
- సోషల్ మీడియా వేదికగా మహా న్యూస్ ఛానల్‌కు అభినందనలు

2లో

## భారత్‌లో
# 2,500 పార్టీలు ఉన్నాయి...

“భారతదేశంలో సుమారు 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి” అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటన విన్న ఘనా పార్లమెంట్ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. వారి స్పందనను గమనించిన ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. ఆఫ్రికా దేశమైన ఘనాలో పర్యటిస్తున్న ఆయన, గురువారం ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రజాస్వామ్య వైవిధ్యం, దాని స్ఫూర్తి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను భిన్నమైన పార్టీలు పాలిస్తున్నాయని, 22 అధికారిక భాషలతో పాటు వేల సంఖ్యలో ఇతర భాషలు ఉన్నాయని మోదీ తెలిపారు. ఈ భిన్నత్వమే భారతీయుల విశాల హృదయానికి కారణమని, అందుకే ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులు అందరితో సులభంగా కలిసిపోతారని వివరించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీకి అరుదైన గౌరవం దక్కింది. ఘనా దేశ అత్యున్నత పురస్కారమైన ‘ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా’ అవార్డుతో ఆ దేశ ప్రభుత్వం ఆయనను సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఘనా అధ్యక్షుడు జాన్ ద్రమానీ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ అవార్డును 140 కోట్ల మంది భారతీయులకు అంకితమిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మోదీ పునరుద్ఘాటించారు. ఆఫ్రికా అభివృద్ధి ప్రయాణంలో భారత్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. జీ20 కూటమిలో ఆఫ్రికా యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.

## తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు
# కొత్త న్యాయమూర్తులు

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులలో కొత్త న్యాయమూర్తుల నియామకానికి మార్గం సుగమమైంది. ఇరు రాష్ట్రాల హైకోర్టులకు కలిపి మొత్తం ఐదుగురు కొత్త జడ్జీల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే, తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను కొలీజియం ప్రతిపాదించింది. వీరిలో సుద్దాల చలపతిరావు, గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహిద్దీన్ ఉన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ పేరును సిఫారసు చేయడం జరిగింది. జూన్ 2వ తేదీన జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను ఖరారు చేసి, వారి నియామకం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపింది. కేంద్రం ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులతో వీరి నియామకాలు అధికారికంగా ఖరారు కానున్నాయి.






# భారత రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు

* రక్షణ రంగానికి సంబంధించి కీలక నిర్ణయం
* రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోలుకు ఆమోదం
* రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డీఏసీ సమావేశం
* పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే సేకరణ
* ‘మేక్ ఇన్ ఇండియా’తో పెరిగిన రక్షణ ఉత్పత్తులు, ఎగుమతులు

భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. సుమారు రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు, ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఉన్న రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) గురువారం ఆమోదం తెలిపింది. ఈ కొనుగోళ్లన్నీ పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే చేపట్టనుండటం ‘మేక్ ఇన్ ఇండియా’ కార్యక్రమానికి పెద్ద ఊతంగా నిలవనుంది. ఈ సమావేశంలో త్రివిధ దళాల అవసరాల కోసం క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు (ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్), ఆర్మర్డ్ రికవరీ వాహనాలు, ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి 10 కీలక ప్రతిపాదనలకు ‘అవసర ఆమోదం’ (AoN) లభించింది. వీటితో పాటు నౌకాదళం కోసం మైన్ కౌంటర్ మెజర్ వెస్సెల్స్, సూపర్ ర్యాపిడ్ గన్ మౌంట్ వంటి అత్యాధునిక పరికరాలను కూడా సేకరించనున్నారు. ఈ కొత్త ఆయుధాలు, వ్యవస్థల చేరికతో త్రివిధ దళాల కార్యాచరణ సామర్థ్యం మరింత పటిష్ఠం కానుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇటీవల కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదస్సులో మాట్లాడిన రాజ్‌నాథ్ సింగ్, దేశీయ రక్షణ ఉత్పత్తులు రికార్డు స్థాయికి చేరాయని తెలిపారు. “పదేళ్ల క్రితం కేవలం రూ. 43,000 కోట్లుగా ఉన్న మన రక్షణ ఉత్పత్తి, ఇప్పుడు రూ. 1.46 లక్షల కోట్లను దాటింది. అదే విధంగా, రూ. 600-700 కోట్లుగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రూ. 24,000 కోట్ల రికార్డును అధిగమించాయి” అని ఆయన వివరించారు. దేశ భద్రతకు, శ్రేయస్సుకు ‘మేక్ ఇన్ ఇండియా’ విధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయాణంలో 16,000కు పైగా ఎంఎస్‌ఎంఈలు భాగస్వాములై లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు.

# కుప్పంకు ఎయిర్ పోర్టు రానుంది..

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. “సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచారం” అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని చంద్రబాబు తెలిపారు. “అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే, ఆ టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారుతున్నారేమో కానీ, కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు” అని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్లలో కోతలు విధించారని, కానీ తాము అర్హులందరికీ పెన్షన్లు అందిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో కుప్పంకు ఎయిర్‌పోర్ట్ రానుందని, నియోజకవర్గంలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులే నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 100 శాతం సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని, మల్లప్పకొండ వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. హంద్రీనీవా జలాలతో కుప్పంలో కరవు అనే మాటే లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రజలకు మేలు చేసే వారే తనకు దగ్గరగా ఉంటారని, ఎవరైనా ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంటే వారిని నిర్మొహమాటంగా పక్కన పెడతానని స్పష్టం చేశారు. ఈ ఫార్ములా కేవలం కుప్పానికే కాదని, రాష్ట్రవ్యాప్తంగా వర్తిస్తుందని తేల్చిచెప్పారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం పూర్తి చేయాలని, పార్టీ పట్ల సానుకూల దృక్పథాన్ని పెంచాలని కార్యకర్తలకు ఆయన లక్ష్యం నిర్దేశించారు.

# హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ

తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని పేర్కొన్నారు. "రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్2047' ప్రణాళికను రూపొందించాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత మాది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్‌ఎంఈ పాలసీ 2025ను ఆమోదించిందని గుర్తుచేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం...
# ఫ్రెషర్స్‌కు చెన్నై స్వర్గధామం!..

భారతదేశంలో ఉద్యోగ వేతనాల విషయంలో సరికొత్త ట్రెండ్ మొదలైంది. ఒకప్పుడు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాలు మాత్రమే అధిక జీతాలకు చిరునామాగా ఉండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా దక్షిణాది నగరాలైన చెన్నై, హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్ వంటి నగరాలు కొత్త శాలరీ హాట్‌స్పాట్లుగా ఎదుగుతున్నాయి. ప్రముఖ జాబ్ పోర్టల్ ‘ఇండీడ్’ విడుదల చేసిన ‘పేమ్యాప్ సర్వే’లో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా 1,311 యాజమాన్యాలు, 2,531 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదికను రూపొందించారు. కరోనా అనంతర ఆర్థిక వ్యవస్థలో జీతాల ప్రమాణాలు, రంగాల వారీగా ధోరణులు, ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసుకోవడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం.

* **ఫ్రెషర్లకు చెన్నై.. అనుభవజ్ఞులకు హైదరాబాద్!**

ఈ సర్వే ప్రకారం, ఉద్యోగ జీవితాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్న ఫ్రెషర్లకు (02 ఏళ్ల అనుభవం) చెన్నై నగరం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తోంది. ఇక్కడ అన్ని రంగాల్లో కలిపి ఫ్రెషర్లు నెలకు సగటున రూ. 30,100 జీతం అందుకుంటున్నారు. మరోవైపు, మధ్యస్థాయి, సీనియర్ స్థాయి (58 ఏళ్ల అనుభవం) ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందించడంలో హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ అనుభవజ్ఞులు నెలకు రూ. 69,700 వరకు సంపాదిస్తున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామం, కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లాలనుకునే వారికి హైదరాబాద్ ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా మారుతోందని సూచిస్తోంది.

**మారుతున్న ఉద్యోగ సమీకరణాలు**

గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా ఉద్యోగుల జీతాలు సగటున 15 శాతం పెరిగినప్పటికీ, ఈ వృద్ధి సంప్రదాయ ఆర్థిక కేంద్రాలకే పరిమితం కాలేదని నివేదిక పేర్కొంది. “జీతాల విషయంలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఉద్యోగులు ఇప్పుడు జీవన వ్యయంతో పాటు కెరీర్ అవకాశాలకు అనుగుణంగా జీతాలు లభించే నగరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మా డేటా ప్రకారం, అవకాశాలు ఇకపై కేవలం పెద్ద మెట్రో నగరాలకే పరిమితం కాలేదు, అవి ఇతర నగరాలకు కూడా విస్తరిస్తున్నాయి,” అని ఇండీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశి కుమార్ వివరించారు.

**ఖరీదైన నగరాలు.. తక్కువ సంతృప్తి**


సర్వేలో పాల్గొన్న వారిలో 69 శాతం మంది ఉద్యోగులు తాము నివసిస్తున్న నగరాల్లో జీవన వ్యయానికి తగినట్లుగా తమ ఆదాయం లేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఢిల్లీ (96%), ముంబై (95%), పుణె (94%), బెంగళూరు (93%) వంటి ఖరీదైన మెట్రో నగరాల్లో ఈ అసంతృప్తి అత్యధికంగా ఉంది. దీనికి విరుద్ధంగా చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతా వంటి నగరాలు తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా ఉండటంతో, ఉద్యోగులకు ఆర్థికంగా కొంత వెసులుబాటు లభిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఐటీ రంగం హవా**

రంగాల వారీగా చూస్తే, అన్ని స్థాయిల అనుభవజ్ఞులకు అధిక జీతాలు అందించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ/ఐటీఈఎస్) రంగం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. డిజిటల్, ఏఐ ఆధారిత నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండే ఇందుకు ప్రధాన కారణం. ఈ రంగంలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నుంచి హెచ్‌ఆర్ ఇంజనీర్ల వరకు వివిధ హోదాల్లోని ఫ్రెషర్లు సగటున రూ. 25,000 నుంచి రూ. 30,500 మధ్య జీతం పొందుతున్నట్లు నివేదిక పేర్కొంది.

## గ్రూప్1 వివాదం..
# కోర్టులో వాదనలు వినిపించిన టీజీపీఎస్సీ

* **గ్రూప్-1 పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో కొనసాగుతున్న విచారణ**
* **టీజీపీఎస్సీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి**
* **కోఠి సెంటర్ నుంచి ఎక్కువమంది ఎంపికయ్యారన్న ఆరోపణల ఖండన**
* **అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి వ్యత్యాసం లేదని స్పష్టీకరణ**
* **ఉద్యోగం రానివారే అనుమానాలతో పిటిషన్లు వేశారని కోర్టుకు వెల్లడి**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. గ్రూప్ 1 ఎంపికల విషయంలో వస్తున్న ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని, అవన్నీ కేవలం అపోహలు మాత్రమేనని ఆయన కోర్టుకు స్పష్టం చేశారు. ముఖ్యంగా, కోఠిలోని ఒకే పరీక్షా కేంద్రం నుంచి ఎక్కువ మంది అభ్యర్థులు ఎంపికయ్యారంటూ వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. కోఠిలో ఉన్న రెండు కేంద్రాలను కేవలం మహిళా అభ్యర్థుల సౌకర్యం కోసమే కేటాయించామని తెలిపారు. ఆ కేంద్రాల నుంచి దాదాపు 1,500 మంది మెయిన్స్ పరీక్ష రాయగా, ఇతర కేంద్రాల నుంచి అంతకంటే ఎక్కువ సంఖ్యలోనే అభ్యర్థులు ఎంపికయ్యారని వివరించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్యలోనూ ఎటువంటి తేడాలు లేవని నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి పారదర్శకంగా వ్యవహరించామని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపిక కాని కొందరు అభ్యర్థులు నిరాధారమైన అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారని, వారి ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని వాదించారు.

# తెలంగాణ గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోనూ మిషన్ కర్మయోగి బృందం భేటీ

* **రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల సామర్ధత పెంపు ప్రక్రియను బలపరచడమే ముఖ్య ఉద్దేశ్యం**





హైదరాబాద్ జూలై3 (సమయం న్యూస్): తెలంగాణ గవర్నరు శ్రీ జిష్ణు దేవ్ వర్మతో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో పాటు కర్మయోగి భారత్‌కు చెందిన మిషన్ కర్మయోగి బృందం హైదరాబాద్‌లో బుధవారం (2025 జులై 2న) సమావేశమైంది. ఈ బృందానికి కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ డైరెక్టరు నవ్‌నీత్ కౌర్‌తో పాటు అదే కమిషన్‌లో పరిపాలన విభాగ సభ్యురాలుగా ఉన్న డాక్టర్ అల్కా మిట్టల్ నేతృత్వం వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం మిషన్ కర్మయోగి అమలవుతున్న తీరుతెన్నులను ఈ బృందం గవర్నరుకు వివరించింది. ఈ కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని గవర్నరు అన్నారు. రాష్ట్రంలో మార్పు దిశగా మిషన్ సాగిస్తున్న ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకుపోవాల్సిందిగా బృందాన్ని ఆయన ప్రోత్సహించారు. అంతకు ముందు, తెలంగాణలో ప్రభుత్వోద్యోగుల సామర్థ్యాలకు ఏయే విధాలుగా మరిన్ని మెరుగులు దిద్దవచ్చో ఒక మార్గసూచీని రూపొందించడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావుతో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో మిషన్ కర్మయోగి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా మిషన్ కర్మయోగి గురించిన సమగ్ర వివరాలను ఈ బృందం వివరించింది. డిజిటల్ మాధ్యమ శక్తియుక్తులను సద్వినియోగపరుచుకోవడం, సామర్థ్యాలకు సాన పట్టుకొనే శిక్షణను పొందడం ద్వారా భవిష్యత్తులో ఎదురుకాగల వినూత్న అవసరాలకు అనుగుణంగా, పౌరుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ వారికి రకరకాల సేవలను అందించాలన్నదే తమ మిషన్ లక్ష్యమని బృందం స్పష్టం చేసింది. చర్చల్లో 'ఐగాట్ కర్మయోగి' వేదిక ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వేదిక అన్ని విభాగాల్లోనూ అధికారులకు 'ఎప్పుడైనా, ఎక్కడైనా' ప్రాతిపదికన జ్ఞానాన్ని సంపాదించుకొనేందుకు బాటవేస్తోంది. విభాగాల అధిపతులు తమకు ఎదురవుతున్న సవాళ్లను, తమకు ప్రత్యేక శిక్షణను అందించాల్సిన అవసరాన్నీ వివరించారు. ప్రతి ఒక్క విభాగానికీ దానికంటూ నిర్దేశించిన పరిపాలక ప్రాధాన్యాలకు అనుగుణంగా ఉండే, విషయాలను నేర్చుకొనే పద్ధతులను రూపొందించడానికి పెద్దపీట వేయాలని వారు కోరారు. వివిధ విభాగాలకు చెందిన ప్రభుత్వోద్యోగులను ఐగాట్ వేదికపైకి తేవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయమిది. ఈ నిర్ణయంతో తెలంగాణలో సామర్థ్యాల పెంపు దిశగా సాగుతున్న ప్రస్థానంలో ఒక ముఖ్యమైన ముందడుగును వేసినట్లయింది. గవర్నరు, చీఫ్ సెక్రటరీలతో పాటు తెలంగాణ పరిపాలక యంత్రాంగం అందించిన మద్దతుకు కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ హృదయపూర్వకంగా ప్రశంసలు తెలిపింది. మిషన్ కర్మయోగిలో భాగంగా జ్ఞానార్జన, అభివృద్ధి మార్గాల్లో పరిపాలనను బలోపేతం చేయాలన్న ఉమ్మడి నిబద్ధతకు ఈ ప్రయత్నాలు అద్దం పట్టాయి.



## స్వంత ఇంటికల నెరవేర్చిన ప్రజాప్రభుత్వం

* **చెరుకు శ్రీనివాస్ రెడ్డి..**

తొగుట జులై 3 (సమయం న్యూస్) :తొగుట మండలంలోని వెంకట్రావుపేట, చందాపూర్, బండారుపల్లి, మెట్టు, పెద్ద మాసాన్ పల్లి, గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు స్వంత ఇళ్లతో ఆత్మగౌరవం పెరుగుతుంది అని గత ప్రభుత్వ తొమ్మిది ఏండ్లుగా ఎక్కడ ఒక్క ఇల్లుకూడా ఇవ్వలేదని ఈ రోజు వశపోక మసి పూసుకుంటున్నారు అని ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సి హెచ్. శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,ఆత్మ కమిటీ డైరెక్టర్ బి. ప్రవీణ్, ఏఈ బాసప్ప, పంచాయతీ కార్యదర్శి రవీందర్,సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,గంట రవీందర్,రాములు, పాత్కుల వెంటేశం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు,వడ్డే కిష్టయ్య,మహమ్మద్ షఫీ, స్వామి చరణ్,బాలకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ, నాయకులు ఆంజనేయులు,సురేష్,రమేష్, భారత్,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్,సాజిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు....

# ఫార్ములా ఈ-రేసు కేసులో ఇక అరెస్టులు..?



ఫార్ములా ఈరేసు వ్యవహారంలో ఇప్పటి వరకూ ఎలాంటి అరెస్టులు చేయలేదు.. కానీ, గురువారం ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ను ప్రశ్నించిన తర్వాత దర్యాప్తు అధికారులు అరెస్టులపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.. కేటీఆర్ మౌఖిక ఆదేశాల మేరకే డబ్బు తరలించానని అర్వింద్ కుమార్ చెబుతున్నారు. ఎలాంటి నిబంధనలు పాటించ లేదని ఆయన అంగీకరిస్తున్నారు. ఆయన ఈ సమయంలో కేటీఆర్ కు మద్దతుగా మాట్లాడే అవకాశాలు కనిపించడం లేదు.. రెండు రోజుల కిందట కూడా ఆయనపై ఓ కేసు నమోదు అయింది. అర్వింద్ కుమార్ ను ప్రశ్నించడం ఇది నాలుగో సారి.. లాంఛనమే నని భావిస్తున్నారు. కేటీఆర్ ను గతంలో ప్రశ్నించారు. ఆ సమయంలో ఆయన చెప్పిన వివరాలతో అర్వింద్ కుమార్ ను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. ఆ వివరాల్లో తేడా ఉంటే తదుపరి చర్యలు తీసుకోనున్నారు. అర్వింద్ కుమార్ విచారణ తర్వాత కేటీఆర్ ను కూడా విచారణకు పిలిచే అవకాశాలు ఉన్నాయి. ఎప్పుడు విచారణకు పిలిచినా అరెస్టు చేస్తారని కేటీఆర్ కూడా అనుకుంటున్నారు. ఏం పీక లేరని.. మహా అయితే, ఓ పదిహేను రోజులు జైల్లో పెట్ట గలరని కేటీఆర్ లైట్ తీసుకుంటున్నారు.. ఈ క్రమంలో కేటీఆర్ ను అరెస్టు చేస్తారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొన సాగుతోంది. విదేశీ కంపెనీ ఖాతాకు మళ్లించిన డబ్బు మళ్లీ ఎవరికి చేరింది.. స్పాన్సర్ షిప్ విరమించుకున్న కంపెనీ.. బీఆర్ఎస్ ఎందుకు రూ. యాభై కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చింది అన్న అంశాలపై స్పష్టత వస్తే.. దర్యాప్తు అధికారులు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక్కడ యాభై కోట్లు దేశం దాటి పోయాయన్నది కళ్ల ముందు ఉన్న నిజం కాబట్టి.. ఎలాంటి చర్య తీసుకున్నా.. డిఫెండ్ చేసుకోవడం కేటీఆర్ కు కష్టమవుతుందన్న అంచనా ఉంది..




## పలు పాఠశాలల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జూన్3 (సమయం న్యూస్) :గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లాలోనీ మహబూబాబాద్ మండలం బ్రాహ్మణపల్లి,(లక్ష్మీపురం), కొమ్ముగూడెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అప్పర్ ప్రైమర్ స్కూల్, అంగన్వాడీ కేంద్రంలను తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న విద్యా,ఆహారం, తదితర అంశాలపై పిల్లలతో స్వయంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు,అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, సైన్ అధికారి అప్పారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# HT విద్యుత్ కనెక్షన్ల జారీ మరింత సులభం – సిఎండి శ్రీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్

* **ఆన్లైన్లో ఆటోమేటెడ్ ఎస్టిమేషన్లు**
* **దక్షిణ డిస్కంలో సరికొత్తగా ఆటో ఎస్టిమేట్ సాఫ్ట్ వేర్ సిస్టం.**
* **ప్రధాన కార్యాలయం నుండి నేరుగా HT కనెక్షన్ల మంజూరు**




హైదరాబాద్, జూలై 03,,జూలై3( సమయం న్యూస్) దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ, తమ వినియోగదారులకు సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలను త్వరితగతిన అందించేందుకు గాను. 33 కేవీ కొత్త HT సర్వీసు దరఖాస్తుల కోసం ఆటో ఎస్టిమేట్ సాఫ్ట్ వేర్ అభివృద్ధి చేసిందని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ తెలిపారు. ఈ విధానం లో ముందుగా నూతన HT సర్వీసు కు దరఖాస్తు చేసిన తరవాత హై టెన్షన్ కన్స్యూమర్ సర్వీస్ కనెక్షన్ (HTCSC) సిస్టమ్ GIS కోఆర్డినేట్లను సేకరించి ఆ వివరాలను SASA యాప్ ద్వారా డైరెక్ట్ గా సంస్థ ప్రధాన కార్యాలయం లోని చీఫ్ ఇంజినీర్ కమర్షియల్ కు పంపుతుంది. ఈ సమాచారం కార్పొరేట్ ఆఫీస్ కు అందగానే SASA యాప్ ద్వారా నేరుగా ఎస్టిమేట్ రూపొందించబడుతుంది. ఎస్టిమేట్ ఆమోదం తర్వాత డిమాండ్ నోటీసు ఆటోమేటిక్గా జనరేట్ అవుతుంది. ఆ వివరాలు వినియోగదారుడికి SMS మరియు ఈమెయిల్ ద్వారా పంపబడతాయి. ఆటో ఎస్టిమేట్ ఆమోదం అయిన విషయాన్ని సంబంధిత ADE DE మరియు SE ఆపరేషన్ సిబ్బందికి SMS ద్వారా తెలియజేయబడుతుంది. ఈ సింగల్ విండో పద్ధతిలో జరిగే ఈ ప్రక్రియ వలన అతి తక్కువ సమయంలో అన్ని అనుమతులు జారీ అవుతాయి. సంస్థ సీఎండీ శ్రీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు గౌరవ ఉప ముఖ్య మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గార్ల సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఫ్యూచర్ సిటీ. పరిశ్రమల విస్తరణ వంటి వివిధ అభివృద్ధి పనుల వలన ముఖ్యంగా తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధి ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుందన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటుదారులు. సాఫ్ట్వేర్ సంతల యాజమాన్యాలకు HT కనెక్షన్లు మరింత సులభంగా అందించేందుకు సంస్థ "ఆటో ఎస్టిమేట్ సాఫ్ట్వేర్ సిస్టం ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఔత్సహిక పారిశ్రామికవేత్తలు ఈ విధానంలో నేరుగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులు నేరుగా ప్రధాన కార్యాలయానికి వస్తాయని వాటిని పరిశీలించిన వున్నత అధికారులు కనెక్షన్ కు సంబందించిన ఎస్టిమేట్ లు రూపొందించి ఆ వివరాలను సంబంధిత యాజమాన్యాలకు మెయిల్ రూపంలో అందజేయబడతాయన్నారు. ఈ విధానంతో యావత్ ప్రక్రియ ఎంతో పారదర్శకంగా, మరియు త్వరితగతిన పూర్తి చేయబడి ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు.



## ఎరువుల దుకాణం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జైనథ్ జూన్3 (సమయం న్యూస్) : జైనథ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ఆకస్మికంగా సందర్శించి ఫెర్టిలిజర్ స్టాక్ నీ పరిశీలించారు ఎరువులు ప్రస్తుతం నిలువ ఉన్న యూరియా DAP నీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది అలాగే రైతులకు అవసరమైన ఎరువులను ఎల్లప్పుడు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంచాలని ఆదేశించడం జరిగింది. తనిఖీ లో భాగంగా కలెక్టర్ వెంట PACS చైర్మన్ బాలురీ గోవర్ధన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పూజ జంగమ్వర్, CEO AEO, రైతులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జైనథ్ KGBV ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారం వివరాలు, వంటగది, తదితర పరిశీలించి, విద్యార్థులతో భోజనం చేస్తూ ముచ్చటిస్తూ బాగా చదువుకోవాలని మళ్ళీ కేజీబీవి సందర్శించినప్పుడు మీరు నేర్చుకున్న అభ్యాస సామర్థ్యాల పై, ఇంగ్లీష్‌లో మాట్లాడడం, చదవడం పై అడిగి తెలుసు కుంటానని అన్నారు. చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్య పాఠశాల లో పొందుపరిచిన ఆరు సూత్రాల పై అవగాహన చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# బాల కార్మికులను గుర్తించండి...

* **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.**

మహబూబ్ నగర్ జూలై 3 (సమయం న్యూస్) : జూలై 1 నుండి జూలై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రెస్క్యూ టీమ్ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాల కార్మికులు పని చేసే ప్రాంతాల్లో వారిని గుర్తించి తీసుకున్న పునరావాస చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని హోటళ్ళు, పూల దుకాణాలు, మెకానిక్ షాపులు, నిర్మాణ రంగం, భిక్షాటన, ఇటుక బట్టీలు, ఇతర చోట్ల, ప్రమాదకర ప్రాంతాలలో పని చేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారి సమన్వయంతో కలిసి రెస్క్యూ టీమ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో బాల కార్మికులను గుర్తిస్తే వారిని పనిలో నియమించిన వారి పై బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, బాల కార్మికుల పిల్లలను బాలల సంరక్షణ కమిటీ కి అప్పగించి వారి సంక్షేమం కు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలలు పాఠశాల, కళాశాల లో ఉండాలని, పనిలో ఉండవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో 0 నుండి 14 సంవత్సరాల లోపు, 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలలను పని లో పెట్టుకున్నా, వారిని లైంగికంగా వేధించిన అటు వంటి సంఘటనలు బాలల సంరక్షణ అధికారి కి గాని చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచారం అందించాలని అన్నారు. జులై 1 నుండి జులై 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ లో తప్పి పోయిన, నిరాదరణ కు గురైన, పని లో ఉన్న బాల కార్మికులను గుర్తించాలని అన్నారు. గుర్తించిన బాల కార్మికుల సంరక్షణ, వారికి విద్య అందించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేయించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశం లో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి డి.ఇందిరా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి, బాలల సంరక్షణ కమిటీ చైర్మన్, డీసీపీఓ, రెస్క్యూ టీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**




సూర్యాపేట జూన్3 (సమయం న్యూస్) :గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వనమహోత్సవం, ఎన్ఆర్ఈ జీఎస్ పనులు, రీఛార్జ్ స్ట్రక్చర్స్, స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షన్, శానిటేషన్, పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన 59.884 వేలు లక్ష్యాలను 18 శాఖలు సమన్వయంతో పనిచేసి ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా డి ఆర్ డి ఓ కు 28,870 వెలు, మున్సిపల్ శాఖకు 15,532 వేలు, అటవీ శాఖకు 4,320వేలు, వ్యవసాయ శాఖకు 3,831వేలు, ఇరిగేషన్, సిఎడి శాఖలకు 2,578 వెలు కిరా కేటాయించడమైనదని వీటికి స్థలాల ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు ఉపాధి హామీ పథకం కింద ఎస్టిమేట్ జనరేట్ చేసి డి ఆర్ డి ఓ మొక్కలను పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గుర్తించిన ప్రాంతాలలో ఫిట్టింగ్ ప్లాంటేషన్ చేసి టీజీఎఫ్ ఎంఎస్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు ఎంపీడీవోలు హరితవనాలు అటవీ ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు, మండలాలలో మూడు విఐపి స్థలాలను సిద్ధం చేసుకుని ఉండాలని తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో స్థలాలు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు నర్సరీల నుండి మొక్కలను గుర్తించిన ప్రాంతాల లో ఏ ప్రాంతానికి కేటాయించబడినవో మ్యాచింగ్ బ్యాటింగ్ ప్రక్రియ చేయాలని తెలిపారు రెవెన్యూ ప్లాంటేషన్లు మూడు అడుగుల పైన మొక్కలు నాటాలని తెలిపారు పాఠశాలలు మరియు వెల్ఫేర్ హాస్టల్లో మునగ కరివేపాకు ఉసిరి మారేడు వెలగ మొక్కలు నాటాలని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు పల్లె ప్రకృతి వనాలలో ఉన్న గ్యాస్ లలో మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఎక్సైజ్ శాఖ వారు 94వేల మొక్కలు లక్ష్యం కాగా వీటి కొరకు 88 ఎకరాల సొసైటీ భూములను గుర్తించడం జరిగిందని, వీటిలో ఈత తాటి మొక్కలు నాటాలని, అన్ని శాఖల అధికారులు తమకు ఇచ్చిన లక్ష్యాలను సెప్టెంబర్ కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ స్వచ్ఛభారత్ గ్రామీణ కార్యక్రమ ప్రగతిపై మండలాల వారిగా సమీక్షించారు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. గ్రామలలో రహదారులు పరిశుభ్రత గా ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసు కోవాలన్నారు. జాతీయ పంచాయతీ అవార్డులకు సంబంధించి తొమ్మిది థీమ్స్ గురించి వివరించడం జరిగింది, పంచాయతీ ఇండెక్స్ డిఎల్పిఓ నారాయణరెడ్డి పి పి టి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ తెలంగాణ డి ఈ ఈ టి (DEET) ప్లాట్ఫారం పరిశ్రమ సహకారం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ ఆఫర్లను పొందటంలో సహాయపడుతుంది, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ద్వారా అభ్యర్థులకు ఉద్యోగాలను సులభతరం చేసింది యువత ఉపాధి అవకాశాలు పొందటంలో సహాయపడుతుందని కావున మండల అధికారులు మండల సమావేశాలలో దీని గురించి తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిప్యూటీ సీఈఓ శిరీష, డిపిఓ యాదయ్య, డిఎల్పిఓ నారాయణరెడ్డి, సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.



## నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి

రాయపోల్, జులై 3: టీవీఎసి జేఏసీ రాష్ట్ర కమిటీ తలపెట్టిన నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని టీవీఎసి జేఏసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రామగౌని రవికుమార్ గౌడ్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ లో దౌల్తాబాద్, రాయపోల్ సెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ కోసం ఈనెల 14వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు టీవీఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. అలాగే ఈనెల 9న నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెను, నిరవధిక సమ్మెను కార్మికులందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిజియుఈఈయు సిఐటియు గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, నాయకులు అంజద్, రాజశేఖర్, లక్ష్మణ్, రమేష్ రెడ్డి, రవీందర్, సత్తిరెడ్డి, హరిప్రసాద్, బుచ్చయ్య, నరేష్ రెడ్డి, ఆంజనేయులు, అశోక్, రాజు, స్వామి, గిరి, నజీర్, శివానంద్, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య, భూపాల్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు....



## అందుగులపల్లి పాఠశాలలో పుస్తకాలు పంపిణీ

వెల్దుర్తి జులై 3, సమయం న్యూస్: వెల్దుర్తి మండలం అందుగులపల్లి పాఠశాలలో స్పందన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను మండల విద్యాధికారి యాదగిరి సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కాపీ రైటింగ్, డ్రాయింగ్, ప్రింట్ స్క్రిప్ట్, కర్సివ్ రైటింగ్, ఎన్విరాన్మెంటల్ సైన్స్ పుస్తకాలను, దాదాపు 50,000/ రూపాయల విలువైన పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ విలువైన పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయురాలు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.





## మెహర్ బాబా కాలనీ రోడ్డును పరిశీలించిన హైడ్రా కమిషనర్

* **కబ్జాలను ఉపేక్షించేదిలేదు....**
* **రోడ్డులో వెలిసిన అక్రమనిర్మాణాన్ని తొలగిస్తాం...**


నేరెడ్మేట్, జూలై 3 : నేరెడ్మేట్ డివిజన్ యాప్రాల్ మెహర్ బాబా కాలనీలోని రోడ్డును అక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని గురువారం హైడ్రా కమిషనర్ రంగానాథ్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలో ప్రజలకు చెందిన రహదారి కబ్జాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వెంటనే రోడ్డు సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అయితే ఇక్కడి రోడ్డు కబ్జాలను మున్సిపల్ అధికారులు గతంలో రెండు సార్లు తొలగించినా, రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్ట విషయాన్ని హైడ్రా కమిషనర్ కు కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు కిష్ణమూర్తి, భాస్కర్ రెడ్డిలు వివరించారు. కాలనీలో నెలకొన్న రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కిష్టారెడ్డి, ప్రసాద్, ఉదయ్, రాజశేఖర్, రాంబాబు, డా.శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, పి. కిష్టారెడ్డిలతో కాలనీవాసులు అధికారులను కోరారు. త్వరలోనే ఇక్కడి రోడ్డు సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడుతామని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. హైడ్రా అధకారులతో పాటు మున్సిపల్, పోలీసుల శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

### టి బి ముక్త్ భారత్ అభియాన్

## సెంట్రల్ టి బి డివిజన్ ఇంచార్జి డాక్టర్ వీణా జిల్లా కలెక్టర్లు

* **ప్రిన్సిపాల్ సెక్రెటరీ విడియో కాన్ఫరెన్స్.**

సూర్యాపేట జులై 3 (సమయం న్యూస్) :టీబి ముక్త్ భారత్ అభియాన్ సెంట్రల్ టిబి డివిజన్ నుంచి డాక్టర్ వీణ రాష్ట్రంలోని అందరూ ప్రిన్సిపల్ సెక్రెటరీలు కలెక్టర్లతో రివ్యూ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ఇంటింటి సర్వే ద్వారా టీబీ ఉన్న రోగులను గుర్తించడం జరిగింది, సూర్యాపేట జిల్లాలో డిసెంబర్ 7 నుండి మార్చి 14 వరకు చేయడం జరిగిందని, కలెక్టర్ తెలిపారు, ఈ వీడియో కాన్ఫరెన్స్లో డాక్టర్ వీణ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో జరిగిన విధంగా ఫెస్ట్ ఫెస్ లో మిగతా జిల్లాలో కూడా సర్వే జరిపించడానికి ఆ జిల్లాల కలెక్టర్ల యొక్క కోపరేషన్ కోఆర్డినేషన్ హెల్త్ డిపార్ట్మెంట్ తో చాలా అవసరం కాబట్టి రూల్స్ అండ్ రెస్పాన్సిబిలిటీని ఈరోజు బ్రిఫ్ చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేటలో టిబిముక్త్భారత్ అభయాన్ కింద 1,13000 మందిని పరీక్షించి 700 టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగింది. దీనిలో 25000 మందికి న్యాప్ టెస్ట్ చేయడం జరిగింది 25,000 మందికి ఎక్సరెస్ చెసాము ఫెస్ వన్ లో జరిగిన ప్రోగ్రాంలో సూర్యాపేట రాష్ట్రంలో ఉన్న ఏడు జిల్లాలలో సూర్యాపేట మొదటి



స్థానంలో నిలిచిందని నాక్ పర్ఫామెన్స్ 192%, ఎక్సె పర్ఫామెన్స్ 75% ఉంది దీనిలో నిక్షే మిత్రుల పాత్ర చాలా ముఖ్యంగా ఉందని తెలిపారు. ఫేస్ వన్ లో వీరు ఫుడ్ కిట్లను అందజేశారని సూర్యాపేట జిల్లాలో 900 రోగులకు ఫుడ్ బాస్కెట్స్ వీటి విలువ ఐదు లక్షల రూపాయలు ఖర్చుతో ఫుడ్ బాస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది, ఇప్పటివరకు 7000 ఫుడ్ బాస్కెట్స్ పంపిణీ చేయడం జరిగిందని, ఫుడ్ బాస్కెట్, నాక్ టెస్ట్ లలో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉందని ఎక్స్ రే దానిలో సూర్యాపేట జిల్లా మూడో స్థానంలో ఉంది స్క్రినింగ్ 100% పూర్తి చేయడం జరిగిందని, ఈ ప్రోగ్రాం కోసం 20 లక్షల ఖర్చుతో అన్యువల్ ఎక్సె డివైస్ కొనడం జరిగిందని, దీని ద్వారా ఎవరికైతే లక్షణాలు ఉండి తెమడ రాని వారిని టెస్ట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఎంహెచ్వో చంద్రశేఖర్ డాక్టర్ నజియా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## బూత్ లెవెల్ అధికారులు బాధ్యత గా విధులు నిర్వహించాలి

: **బల్దియా కమిషనర్/ రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్**

* **బూత్ లెవెల్ అధికారులకు జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమం....**



వరంగల్ జులై 3 (సమయం న్యూస్) :బూత్ లెవెల్ అధికారులు బాధ్యత గా విధులు నిర్వహించాలని బల్దియా కమిషనర్/106 వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్ అన్నారు. 106 వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని బూత్ స్థాయి ఆఫీసర్లకు వరంగల్ ఐ ఎం ఏ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమంలో ఆర్ ఓ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా బూత్ లెవెల్ అధికారులకు ప్రతి రోజు 50 మంది చొప్పున ఓరియంటేషన్ ప్రోగ్రామ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా ఓటర్ లిస్ట్ లో ఎలాంటి పొరపాట్లు తప్పులు లేకుండా పకడ్బందీగా తయారు చేయడానికి బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంట్లో 18 సం.లు నిండిన యువతి యువకులతో పాటు చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను నమోదు చేయాలని తప్పులు లేని ఓటరు జాబితా తయారీ లక్ష్యంగా బూత్ లెవెల్ అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఓటు నమోదు, తొలగింపు అనునది బి ఎల్ ఓ లు విచారణ తర్వాతే చేపట్టాలని తద్వారా ఎలాంటి తప్పు జరగడానికి ఆస్కారం ఉండదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ఎన్నికల డి టి సుబాన్ మాస్టర్ ట్రేని సందీప్ తో పాటు శిక్షకులు కనకయ్య నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించండి

: **బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

* **రేషన్ కార్డు వెరిఫికేషన్ అధికారులతో సమావేశం...**

వరంగల్ జులై 3 (సమయం న్యూస్) :రేషన్ కార్డ్ ల వెరిఫికేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్లో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ అధికారులు, ఆర్ ఐ లు, ఆర్ ఓ లతో రేషన్ కార్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతిని కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో వరంగల్ జిల్లా కు సంబంధించి కొత్త రేషన్ కార్డుల కోసం 12,200 దరఖాస్తులు, హనుమకొండ జిల్లా కు సంబంధించి 16,700 కొత్త రేషన్ కార్డు ల కోసం దరఖాస్తులు రావడం జరిగిందని, వరంగల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 50% వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, మిగతా దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను ఈనెల 10 లోగా పూర్తి చేయాలని, ఇందుకోసం వెరిఫికేషన్ అధికారులు ఉదయం నుండి క్షేత్రస్థాయిలో పని చేయాలని వీటితో సమాంతరంగా ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ఇవ్వడం తో పాటు రెగ్యులర్



విధులను కూడా నిర్వహించాలని అన్నారు. ఆర్ ఓ లు ఆర్ ఐ లు నిరంతరం ఇట్టి ప్రక్రియను పర్యవేక్షించాలని ఏవైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే డి ఎస్ డి ఓ సాంకేతిక సిబ్బంది సహకారంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి ఆర్ ఓ లు యూసుఫొద్దీన్ షహజాది బేగం టి ఎం సి రమేష్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ బీమా, ప్రమాద బీమా ద్వారా మహిళా సంఘాలకు
# కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు

* **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల చోప్పన బీమా చెల్లింపు**
* **సహజ మరణాలు పొందిన 85 మంది మహిళల రుణాల క్రింద రూ. 79 లక్షల 96 వేల 861 చెల్లింపు**
* **లోన్ బీమా ప్రమాద బీమా పథకం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, జూలై 03 ( సమయం న్యూస్): ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మరణించిన 91 మహిళలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల క్లెయిమ్ చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహాయక మహిళా సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ లోన్ బీమాప్రమాద బీమా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద బీమా పథకం కింద నామినీ కు 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ సహజంగా మరణిస్తే గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు ఆ రుణాలు చెల్లించేలా లోన్ బీమా ఉంటుందని అన్నారు. ప్రమాదంలో ఒకవేళ మహిళకు శాశ్వత అంగవైకల్యం 50 శాతం పైగా ఏర్పడితే 5 లక్షల రూపాయల వరకు బీమా వస్తుందని కలెక్టర్ తెలిపారు. మహిళా సభ్యుల సహజ మరణాలు మంథని నియోజకవర్గం పరిధిలో 18, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 42, రామగుండం నియోజకవర్గ పరిధిలో 16, ధర్మారం మండల పరిధిలో 7 జరిగాయని, ప్రమాదవశాత్తు మరణాలు మంథనిలో 1, పెద్దపల్లిలో 4, రామగుండంలో 1 జరిగాయని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు రుణాలు తీసుకున్న 85 మంది మహిళలు సహజంగా మరణిస్తే లోన్ బీమా కింద వారి రుణాలు 79 లక్షల 96 వేల 861 రూపాయలను బీమా సొమ్ముతో చెల్లించామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల రూపాయల చోప్పున మొత్తం 60 లక్షల రూపాయలు బీమా సొమ్ము చెల్లించామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సహజ ప్రమాదవశాత్తు మరణాలు కలిపి 91 మంది మహిళ సంఘ సభ్యులు మరణిస్తే వారికి లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



## వాహనాల షెడ్ పరిశుభ్రంగా ఉండాలి

**: కమీషనర్ ఆర్వీ కర్ణన్**

హైదరాబాద్, జులై 03(సమయం న్యూస్) వాహనాల మరమ్మత్తుల షెడ్ పరిశుభ్రంగా ఉండాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కవడిగూడ వాహనాల మరమ్మతు షెడ్ ను పరిశీలించి వాహనాల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఖైరతాబాద్ వాహన పార్కింగ్ షెడ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. మొబైల్ టాయిలెట్ వాహనాలను రిపేర్ చేసి వాడుకలోకి తేవాలన్నారు. అవసరమైన సమయంలో వాడుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కమీషనర్ వెంట అడిషనల్ కమీషనర్ ట్రాన్స్ పోర్ట్ రఘు ప్రసాద్, జోనల్ కమీషనర్ రవి కిరణ్, జూబ్లీహిల్స్ సర్కిల్ 18 ఈఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో
# వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాల పల్లి జూలై3(సమయం న్యూస్): బుధవారం భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎన్. కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. లబ్ధిదారులు జంగా రాణి, నాలుక రామ్మూర్తి, తరగంప కరుణలత ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణం ఎప్పుడు ప్రారంభించారు, ఇప్పటి వరకు ఎంతవరకు పూర్తి చేశారు, ఏవైనా సాంకేతిక లేదా సామగ్రి సంబంధిత సమస్యలున్నాయా?, ఇసుక ఎక్కడి నుండి తీసుకుంటున్నారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. మండలంలోని కాల్వపల్లి వద్ద ఉన్న ఇసుక స్టాక్‌పాయింట్ నుండి ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులు అక్కడినుండే తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్ సైట్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణం నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. వర్షాలు వల్ల మురుగు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యం కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం తప్పని సరిగా ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి జరుగకుండా నియంత్రణ చర్యలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, ఎంపిడిఓ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.



సీతంపేట మండల కుసుమి గ్రా పంచాయితీ పరిధిలో గల రైతు సేవ కేంద్రం లో గిరిజన రైతులకు 100% శాతం రాయితీ పై కందులు మా రాగులు పంపిణీ కార్యక్రమంలో గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రైతుకు ఎకరాకు 500 గ్రాముల కందులు మరియు 2 కేజీల రాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భం లో మాట్లాడుతూ గిరిజన రైతులందరూ తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు మారి, వ్యవసాయాన్ని ఆరోగ్యకరం చేసుకోవాలని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి బిడ్డక సంధ్యారాణి గారు,నిమ్మక నాగేశ్వరరావు, పాలక శశికళ, ఇమరక ప్రసాద్

*సమయం న్యూస్, సీతంపేట, జులై 3:*

## ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచేందుకు
# రైతులకు అవగాహన కల్పించాలి

* **జాయింట్ డైరెక్టర్ సంగీత లక్ష్మీ అధికారులకు దిశ నిర్దేదించారు.**



జయశంకర్ భూపాలపల్లి,జూలై3 (సమయం న్యూస్) :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మరియు ములుగు జిల్లాలలో ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాల పురోగతిపై సమీక్షించేందుకు శ్రీమతి జి.సంగీతలక్ష్మీ, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ గారు, భూపాలపల్లి జిల్లా మీటింగ్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి మరియు ములుగు జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ సిబ్బంది మరియు మైక్రో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో మైక్రో ఇరిగేషన్, సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం, ఆయిల్ పామ్ విస్తరణ, మరియు పందిరి కూరగాయల సాగు, బాంబు మిషన్ తదితర పథకాల అమలు పురోగతిపై అంశాలవారీగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ గారు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పథకంలో ప్రతి వారము పురోగతిని రాష్ట్ర ప్రభుత్వం గమనిస్తోందని, అధికారులు అధిక జాగ్రత్త వహించి లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. రైతులకు వేగవంతంగా డ్రిప్పు పరికరాల అందజేత, సాగు మార్గదర్శకాలు, మద్దతు పరికరాలు అందించాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మైక్రో ఇరిగేషన్ పథకాన్ని వేగంగా అమలు చేయాలని, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి పరికరాల పంపిణీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. రైతుల వద్దకు పథకాల లబ్ధిని పారదర్శకంగా తీసుకెళ్లేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో భూపాలపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్, ములుగు జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు, ఉద్యాన అధికారులు శ్రీకాంత్ లావణ్య మణి, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు రహీం సుదర్శన్ రాజు శ్యామ్, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. సమీక్షా సమావేశం అనంతరం ఉద్యాన సంయుక్త సంచాలకులు శ్రీమతి జి సంగీతలక్ష్మి గారు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ మిశ్రా ఐఏఎస్ గారిని కలిసి ప్రభుత్వం ఉద్యాన శాఖ పథకాలపై అవలంబిస్తున్న తీరును జిల్లాలో పురోగతిపై కలెక్టర్ గారితో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఉద్యాన శాఖ సిబ్బంది తక్కువ ఉన్నకారణంగా ఉద్యాన శాఖలో అమలవుతున్న పథకాలలో మిగతా శాఖలను కూడా అనుసంధానం చేస్తూ జిల్లాలో ఉద్యాన పంటల సాగు పెరిగేలా తగు సూచనలు వివిధ శాఖలకు చేస్తామని తెలియజేశారు.



## సోక్ పిట్ నిర్మాణాలలో నిర్ధేశించిన లక్ష్యాలను సాధించాలి

* **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగాం జులై 3 (సమయం న్యూస్) :గురువారం రాత్రి కలెక్టర్ కార్యాలయం లో సోక్ పిట్ నిర్మాణాల లక్ష్యాలపై గూగుల్ మీట్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 5వేల సోక్ పిట్ నిర్మాణాల లక్ష్యాలను పెట్టుకోవడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరూ నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో 1మీటర్ పొడవు, వెడల్పు తో 300 రూ.లు నుండి 500 రూ.లు ఖర్చుతో చేపట్టాలని, ప్రతి రోజు పూర్తి అయిన సోక్ పిట్ ఫోటో లను గూగుల్ షీట్ లో అప్ లోడ్ చేయాలన్నారు. జిల్లా అధికారులు, ఇంజనీరింగ్, బ్యాంక్ లు, రైస్ మిల్లులు, వసతి గృహాలు, మహిళా సంఘాలు, గ్రామ పంచాయతీ లు, శాఖల వారీగా లక్ష్యాలను నిర్ధేశిస్తూ సాధ్యమైనన్ని సోక్ పిట్ నిర్మాణాలు చేపట్టి ప్రగతి సాధించాలన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో
# కాంగ్రెస్ పార్టీ లోక్ సభ చీఫ్ విప్ కె.సురేష్ మర్యాదపూర్వక భేటీ



హైదరాబాద్:జూలై3 (సమయం న్యూస్) :కేరళ రాష్ట్ర మావలికర సీనియర్ ఎంపీ,లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ కె.సురేష్ గురువారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎర్రమంజిల్ లోనీ ఆర్ అండ్ బి కార్యాలయంలో ఆయనతో సమావేశమై పలు అంశాలు చర్చించారు. కె.సురేష్ కేరళ నుండి 8సార్లు ఎన్నికైన సీనియర్ లోక్ సభ సభ్యుడని,తను ఎంపీగా ఉన్నపుడు ఆయనతో పార్లమెంట్ లో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా ఆయనతో భేటీ సంతోషకరం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారంగా మారిందని,అయినా వెల్ఫేర్,డెవలప్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా తగ్గకుండా పనిచేస్తున్నామని తెలిపారు.

## తెలంగాణ చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసిన హైకోర్టు

హైదరాబాద్ జులై 3 (సమయం న్యూస్) :మున్సిపాలిటీల్లో ఉండే భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని హైకోర్టులో పిల్ దాఖలు చేసిన నారాయణపేటకు చెందిన వ్యక్తి సంబంధిత శాఖలకు మరోసారి వినతి పత్రం ఇవ్వాలని పిటిషనర్ను కోరిన హైకోర్టు పిటిషనర్ ఇచ్చిన వినతి పత్రంపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ జనవరి 27వ తేదీన విచారణ ముగించిన హైకోర్టు హైకోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని ప్రభుత్వం పట్ల పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్ది నిపై విచారణ జరిపి సీఎస్కు నోటీసులు జారీ చేస్తూ, విచారణను ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు.

# కొవిడ్ టీకాలపై ఆందోళన.. స్పందించిన ఎయిమ్స్, సీరమ్ ఇన్‌స్టిట్యూట్

* **ఆకస్మిక మరణాలకు టీకాలకు సంబంధం లేదన్న నిపుణులు**
* **కర్ణాటక సీఎం వ్యాఖ్యలతో మొదలైన చర్చ**
* **టీకాలు తీసుకున్నవారికే గుండెపోటు ముప్పు తక్కువన్న ఎయిమ్స్**
* **ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ అధ్యయనాల్లోనూ ఇదే విషయం వెల్లడి**

కొవిడ్19 టీకాల భద్రతపై మరోసారి తలెత్తిన సందేహాలను వైద్య నిపుణులు, టీకా తయారీ సంస్థలు ఖండించాయి. ఇటీవలి కాలంలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాల, గుండెపోటులకు వ్యాక్సిన్‌లకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశాయి. ఈ విషయంలో భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), ఎయిమ్స్ ఆధ్వర్యంలో జరిగిన రెండు వేర్వేరు అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని ధృవీకరించాయని నిపుణులు గుర్తు చేశారు. కర్ణాటకలోని హసన్ జిల్లాలో నెల రోజుల వ్యవధిలో సుమారు 20 మంది గుండె సంబంధిత సమస్యలతో మరణించడంతో, ఆ మరణాలకు కొవిడ్ టీకాలే కారణం కావొచ్చంటూ అనుమానాలున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టీకా తయారీ సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఎయిమ్స్ వైద్యులు, కేంద్ర ఆరోగ్య




శాఖ దీనిపై స్పష్టతనిచ్చాయి. ఈ అంశంపై ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా మాట్లాడుతూ, "యువతలో ఆకస్మిక మరణాలపై ఇప్పటికే లోతైన అధ్యయనాలు జరిగాయి. వ్యాక్సిన్లకు, గుండెపోటు మరణాలకు సంబంధం ఉన్నట్లు ఏ పరిశోధనలోనూ వెల్లడి కాలేదు. అన్ని ఔషధాల మాదిరిగానే వీటికి కొన్ని స్వల్ప దుష్ప్రభావాలు ఉండొచ్చు కానీ, ప్రాణాంతకం కాదు" అని వివరించారు. ఎయిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "ఐసీఎంఆర్, ఎయిమ్స్ అధ్యయనాల ప్రకారం కొవిడ్ టీకాలు తీసుకున్న వారికి ఆకస్మిక గుండెపోటు ముప్పు తక్కువగా ఉన్నట్లు తేలింది. వ్యాక్సిన్ వల్ల ప్రయోజనమే తప్ప హాని లేదని స్పష్టంగా రుజువైంది" అని ఆయన తెలిపారు. యువతలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు వారి జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే ప్రధాన కారణమని, వ్యాక్సిన్‌లు కాదని కేంద్ర వైద్యఆరోగ్య శాఖ కూడా తేల్చి చెప్పింది. దేశీయంగా తయారైన టీకాలు సురక్షితమైనవని, వాటి పనితీరు సమర్థంగా ఉందని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం అధ్యయనాలు వెల్లడించాయని పేర్కొంది.

# 'ఇంధనం నిషేధం'పై దిల్లీ వెనకడుగు.. పాత వాహనదారులకు ఊరట




కాలం చెల్లిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిషేధించాలని తీసుకున్న నిర్ణయంపై దిల్లీ సర్కార్ వెనకడుగు వేసింది. పాత వాహనాలను గుర్తించి వాటికి ఇంధనం నిలిపివేసే వ్యవస్థ ప్రస్తుత పరిస్థితుల్లో ఆచరణలో సాధ్యం కాదని పేర్కొంది. ఇందుకు అనేక సాంకేతిక సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రారంభించిన కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంట్‌కు లేఖ రాసింది. దీంతో దేశ రాజధానిలోని పాత వాహనదారులకు భారీ ఊరట కలిగినట్లయ్యింది. ''కాలం చెల్లిన వాహనాలకు ఇంధనం నిలిపివేసే ఆదేశాల అమలును తక్షణమే నిలిపివేయాలని కమిషన్‌ను కోరుతున్నాం. ఎన్‌సీఆర్ వ్యాప్తంగా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేవరకు దీన్ని నిలిపివేయాలి. వాయు నాణ్యతను మెరగుపరిచేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది'' అని సీఏక్యూఎంకు రాసిన లేఖలో దిల్లీ పర్యావరణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో 'ఇంధనం నిలిపివేత' ఆచరణలో సాధ్యం కాదన్నారు. దేశ రాజధానిలో కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. కాలం చెల్లిన వాహనాలకు బంకుల్లో ఇంధనం పోయకూడదని నిర్ణయించింది. 10 ఏళ్లు పైబడిన డీజిల్, 15 ఏళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలకు బంకుల్లో ఇంధనం నిలిపివేయాలన్న ఈ నిర్ణయం జులై 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో పునరాలోచనలో పడిన దిల్లీ సర్కార్.. కొత్త విధానాన్ని తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# బ్యాంకు ఖాతా తెరవాలంటే ఆధార్ అవసరమా?

## బాంబే హైకోర్టు ఏమన్నదంటే...!

* **బ్యాంకు ఖాతా తెరవడానికి ఆధార్ తప్పనిసరి కాదు**
* **బాంబే హైకోర్టు కీలక తీర్పు వెల్లడి**
* **ఆధార్ అడిగి ఆలస్యం చేసిన బ్యాంకుకు ఎదురుదెబ్బ**
* **బాధిత కంపెనీకి రూ.50,000 నష్టపరిహారం చెల్లించాలని ఆదేశం**
* **ఆధార్ వినియోగం ప్రజల ఇష్టప్రకారమే జరగాలని స్పష్టీకరణ**
* **పుట్టస్వామి కేసు తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం**




బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలని ఖాతాదారులను బలవంతం చేయకూడదని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఆధార్ వివరాలు ఇవ్వలేదన్న కారణంతో ఓ కంపెనీకి ఖాతా తెరవడంలో జాప్యం చేసిన బ్యాంకుకు రూ.50,000 జరిమానా విధిస్తూ కీలక తీర్పు ఇచ్చింది. ఆధార్ వినియోగం అనేది పౌరుల స్వచ్ఛంద నిర్ణయమని, దాన్ని తప్పనిసరి చేయడం గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని కోర్టు తేల్చిచెప్పింది. ఓ సంస్థ బ్యాంకు ఖాతా తెరిచేందుకు దరఖాస్తు చేసుకోగా, బ్యాంకు అధికారులు ఆధార్ వివరాల కోసం పట్టుబట్టారు. ఆ సంస్థ ప్రత్యామ్నాయంగా ఇతర గుర్తింపు పత్రాలు (కేవైసీ) అందించినప్పటికీ, బ్యాంకు అంగీకరించలేదు. దీనివల్ల ఖాతా తెరుచుకోవడం ఆలస్యమై, తమ కార్యకలాపాలకు అంతరాయం కలిగి ఆర్థికంగా నష్టపోయామని సదరు కంపెనీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, బ్యాంకు చర్యలను చట్టవిరుద్ధమని పేర్కొంది. జస్టిస్ కేఎస్ పుట్టస్వామి కేసులో 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీల కోసం మాత్రమే ఆధార్‌ను ఉపయోగించాలని, ప్రైవేటు సేవలకు దీన్ని తప్పనిసరి చేయరాదని ఆ తీర్పులో స్పష్టంగా ఉందని గుర్తుచేసింది. ఇతర కేవైసీ పత్రాలు అందుబాటులో ఉన్నప్పుడు ఆధార్ కోసం పట్టుబట్టడం ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని కోర్టు అభిప్రాయపడింది. ఖాతా తెరవడంలో ఆలస్యం చేసి కంపెనీకి నష్టం కలిగించినందుకు గాను, ఆ బ్యాంకు రూ.50,000 నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పు, కేవైసీ నిబంధనలను రాజ్యాంగబద్ధంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఆర్థిక సంస్థలకు గుర్తు చేస్తోంది.

# భాజపాతో 'చేయి'కలిపింది..

## కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు: కేజ్రీవాల్



అహ్మదాబాద్: కాంగ్రెస్‌తో తమకు పొత్తు లేదని ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన 'ఇండియా' కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమేనన్నారు. గురువారం ఆయన అహ్మదాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 2027లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు ఇప్పుడు భాజపా, కాంగ్రెస్‌లను కాకుండా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. ''కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు. ఒకవేళ ఏదైనా పొత్తు ఉందనుకుంటే.. విశావదర్ ఉప ఎన్నికల్లో వాళ్లెందుకు మాపై పోటీ చేశారు? మమ్మల్ని ఓడించాలని చూశారు. ఓట్లు చీల్చి ఆప్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌ను భాజపా పంపించింది. కాంగ్రెస్ విఫలం కావడంతో భాజపా వారిని చీవాట్లు కూడా పెట్టింది. 'ఇండియా' కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే. ఇప్పుడు మా వైపు నుంచి ఎలాంటి పొత్తు లేదు'' అన్నారు. ఇటీవల గుజరాత్‌లోని విశావదర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియ విజయం సాధించిన విషయం తెలిసిందే. భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రణ్‌పారియాకు కేవలం 5501 ఓట్లు మాత్రమే వచ్చాయి.

# ఆ ఎఫ్-35 ఫైటర్ జెట్‌ను మోసుకెళ్లాల్సిందే..

## రంగంలోకి బ్రిటన్ గ్లోబ్‌మాస్టర్..!



బ్రిటన్‌కు చెందిన శక్తిమంతమైన ఫైటర్ జెట్ ఎఫ్35బి విమానం ఒకటి మొరాయించి దాదాపు 20 రోజులుగా కేరళలోని తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీన్ని మరమ్మతు చేసేందుకు యూకే నుంచి నిపుణుల బృందం వచ్చినా ఫలితం కన్పించట్లేదు. దీంతో బ్రిటిష్ నేవీ ప్రత్యామ్నాయ చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. విమానాన్ని ఎయిర్‌లిఫ్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అతిపెద్ద సీ17 గ్లోబ్‌మాస్టర్ రవాణా విమానాన్ని భారత్‌కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న చోటనే దీన్ని మరమ్మతు చేసేందుకు వీలుపడకపోవడంతో.. ఫైటర్‌జెట్ భాగాలను విడదీసి తరలించేలా ఏర్పాట్లు చేస్తోందట. ఇక, ఇన్ని రోజుల పాటు యుద్ధ విమానాన్ని ఎయిర్‌పోర్టులో నిలిపినందుకు గానూ.. పార్కింగ్, హ్యాంగర్ బకాయిలను భారత్‌కు చెల్లిస్తామని యూకే నేవీ తెలిపినట్లు సమాచారం. అయితే, అది ఎంత మొత్తం అనేది ప్రభుత్వం నిర్ణయించనుంది. గత నెల ఇండో యూకే నేవీ విన్యాసాల్లో పాల్గొన్న ఈ ఎఫ్35బీ విమానంలో సమస్య తలెత్తింది. దీంతో జూన్ 14వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. తొలుత ప్రతికూల వాతావరణం, ఇంధన కొరతతో దీన్ని అత్యవసరంగా దించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, ఫైటర్ జెట్‌లో ఇంజినీరింగ్ సమస్య ఉన్నట్లు ఆ తర్వాత యూకే అధికారులు వెల్లడించారు. దీనికి మరమ్మతులు చేయడానికి అదే రోజు రాత్రి ఏడబ్ల్యూ101 మెర్లిన్ హెలికాప్టర్‌లో నిపుణులు వచ్చారు. వారు మరమ్మతులు నిర్వహించినా విమానం మొరాయించింది. అప్పటి నుంచి దాదాపు 20 రోజులుగా ఈ ఫైటర్‌జెట్ ఎయిర్‌పోర్టులోనే ఉంది. దీంతో యూకే నుంచి దాదాపు 40 మంది స్పెషలిస్టుల బృందాన్ని పిలిపించారు. ఎఫ్35 అనేది 5వ తరం స్టెల్త్ ఫైటర్‌జెట్. ఈ యుద్ధ విమానానికి షార్ట్ టేకాఫ్‌తో పాటు వర్టికల్ ల్యాండింగ్ సామర్థ్యం ఉంది. అమెరికా సహా అతికొద్ది దేశాల సైన్యం వద్దే ఈ ఫైటర్ జెట్ ఉంది.

# కొవిడ్ వ్యాక్సిన్లపై సిద్ధరామయ్య వ్యాఖ్యలు.. బయోకాన్ చీఫ్ కౌంటర్

హసన్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అనుమానం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. తాజాగా బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా ఈ వ్యాఖ్యలపై స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె.. సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయన్నారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించడం జరిగింది. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే ఇది తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దు. ఇవి లక్షల మంది ప్రాణాలను కాపాడాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా చోటుచేసుకున్నాయి. ఈ వ్యాక్సిన్లపై నిందలు వేయడం మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం' అని ఆమె రాసుకొచ్చారు. గత నెలలోనే హసన్ జిల్లాలో గుండెపోటుతో 20 మందికి పైగా మరణించడంపై సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానం వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు





కారణమవుతాయని వెల్లడించాయన్నారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు తెలిపారు. ఇదిలాఉండగా.. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టంచేసింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని పేర్కొంది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయని, తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు వెల్లడించినట్లు వివరించింది.



# దలైలామా వారసుడి ఎంపిక..
# చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చిన భారత్

* **వారసుడి ఎంపికకు తమ ఆమోదం తప్పనిసరి అన్న చైనా**
* **చైనా డిమాండ్‌ను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం**
* **వారసుడిని ఎన్నుకునే హక్కు దలైలామాకు మాత్రమే ఉందని స్పష్టీకరణ**
* **ఈ విషయంలో ఇతరులకు జోక్యం చేసుకునే హక్కు లేదన్న కేంద్రమంత్రి రిజిజు**
* **తన వారసుడి ఎంపిక ప్రక్రియపై స్వయంగా ప్రకటన చేసిన దలైలామా**

టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనా చేస్తున్న వాదనలను భారత్ తీవ్రంగా ఖండించింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామాకు, ఆయన సంస్థకు మాత్రమే ఉంటుందని, ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావులేదని గురువారం స్పష్టం చేసింది. చైనా డిమాండ్‌ను తోసిపుచ్చుతూ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని, దీనిపై నిర్ణయం తీసుకునే అధికారం గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని దలై లామా బుధవారం ప్రకటించారు. ఈ ప్రక టన వెలువడిన కొన్ని గంటల్లోనే చైనా స్పందించింది. తదుపరి దలైలామా ఎంపికకు తమ ఆమోదముద్ర తప్పనిసరి అని, తమ విధానాలకు అనుగుణంగానే ఈ ప్రక్రియ జరగాలని డిమాండ్ చేసింది. చైనా వాదనపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. "దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం విషయంలో జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనే ఉంటుంది. దలైలామా స్థానం కేవలం టిబెటన్లకే కాక, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ ఎంతో ముఖ్యమైనది" అని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తేల్చిచెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో ప్రారంభమైన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలకు భారత్ తరపున కిరణ్ రిజిజు హాజరుకానున్నారు. 1950లో టిబెట్‌ను ఆక్రమించుకున్న చైనా, అప్పటి నుంచి ఆ ప్రాంతంపై పూర్తి నియంత్రణ కోసం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా తమకు అనుకూలంగా ఉండే వ్యక్తిని దలైలామా వారసుడిగా నియమించాలని ఎప్పటినుంచో వ్యూహాలు పన్నుతోంది. చైనా ఎత్తుగడలను గమనించిన దలైలామా, తన వారసుడి ఎంపికపై స్పష్టతనివ్వగా, ఆయనకు భారత్ బాసటగా నిలుస్తోంది.

# హమాస్‌ను తుడిచిపెడతాం..
# వెనక్కి తగ్గేదే లేదు: ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

* **గాజాలో 'హమస్థాన్' ఏర్పాటు కానివ్వబోమని స్పష్టీకరణ**
* **60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే చెప్పిందన్న డొనాల్డ్ ట్రంప్**
* **యుద్ధం శాశ్వతంగా ఆపితేనే బందీల విడుదల అని హమాస్ ప్రకటన**
* **ఆయుధాలు వదిలి లొంగిపోవాలంటూ ఇజ్రాయెల్ కఠిన షరతు**

గాజాలో హమాస్‌ను సమూలంగా నిర్మూలించడమే తమ అంతిమ లక్ష్యమని, ఆ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు తేల్చిచెప్పారు. కాల్పుల విరమణ కోసం అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతున్న తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "గాజాలో హమాస్ ఉండదు, హమస్థాన్ ఉండదు. ఆ సంస్థను




పూర్తిగా తుడిచిపెట్టేస్తాం" అని ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. గాజాలో 60 రోజుల పాటు కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ సూత్రప్రాయంగా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో నెతన్యాహు వైఖరి ప్రాధాన్యం సంతరించుకుంది. ఈజిప్ట్, ఖతార్ దేశాల మధ్యవర్తిత్వంతో జరుగుతున్న సంధి చర్చలను హమాస్ పరిశీలిస్తున్న సమయంలోనే ఇజ్రాయెల్ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు, కాల్పుల విరమణకు తాము సిద్ధమేనని హమాస్ ప్రకటించింది. అయితే, గాజాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని శాశ్వతంగా ముగించి, తమ సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని షరతు విధించింది. అలా చేస్తే తమ వద్ద బందీలుగా ఉన్న మిగిలిన 50 మందిని విడుదల చేస్తామని హమాస్ ప్రతినిధి తాహెర్ అల్‌నును తెలిపారు. అయితే, హమాస్ ప్రతిపాదనను ఇజ్రాయెల్ తిరస్కరించింది. హమాస్ తమ ఆయుధాలను అప్పగించి, పాలస్తీనాను విడిచి వెళ్లడానికి అంగీకరిస్తేనే 60 రోజుల కాల్పుల విరమణకు ఒప్పుకుంటామని స్పష్టం చేసింది. యుద్ధం ముగిశాక గాజాలో హమాస్ ఉనికి కనిపించడానికి వీల్లేదని నెతన్యాహు ప్రభుత్వం చెబుతోంది.

# గాల్లో ఉండగానే విమానం రెక్క భాగం ఊడిపడింది..
## అమెరికాలో తప్పిన ప్రమాదం

* **అమెరికాలో డెల్టా విమానానికి తప్పిన పెను ప్రమాదం**
* **ల్యాండింగ్ సమయంలో ఊడిపడ్డ రెక్కలోని భాగం**
* **109 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది సురక్షితం**
* **నార్త్ కరోలినాలో రహదారిపై పడిన విడిభాగం**
* **ఘటనపై దర్యాప్తు చేపట్టిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్**

అమెరికాలో డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానానికి పెను ప్రమాదం తప్పింది. 115 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం ల్యాండ్ అవుతుండగా దాని రెక్కలోని ఒక భాగం ఊడి కింద




రోడ్డుపై పడింది. అదృష్టవశాత్తు ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనను అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) ధ్రువీకరించింది. మంగళవారం రాత్రి డెల్టా ఫ్లైట్ 3247 బోయింగ్ 737900 విమానం అట్లాంటా నుంచి నార్త్ కరోలినాలోని రెలీదర్హాం విమానాశ్రయానికి బయలుదేరింది. విమానంలో 109 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణం సాఫీగానే సాగినా, రెలీ విమానాశ్రయంలో ల్యాండింగ్ సమయంలో సమస్య తలెత్తింది. విమానం ఎడమ రెక్క వెనుక భాగంలో ఉండే 'ఫ్లాప్'కు సంబంధించిన ఒక విడిభాగం ఊడి కిందపడింది. అయినప్పటికీ పైలట్ చాకచక్యంగా విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ల్యాండింగ్ తర్వాత విమానాన్ని తనిఖీ చేయగా రెక్క భాగం ఒకటి కనిపించకపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గాలింపు చేపట్టగా ఆ విడిభాగం విమానాశ్రయ సమీపంలోని ఒక రహదారిపై లభ్యమైనట్లు ఎఫ్ఏఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నామని, దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని డెల్టా ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేటప్పుడు వాటి వేగాన్ని, గమనాన్ని నియంత్రించడానికి ఫ్లాప్స్ అత్యంత కీలకంగా పనిచేస్తాయి.

# వివో నుంచి డబుల్ ధమాకా..
# ఒకే రోజు కాంపాక్ట్, ఫోల్డబుల్ ఫోన్లు

చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో (Vivo) డబుల్ సర్‌ప్రైజ్‌కు సిద్ధమైంది. చేతిలో ఇమిడిపోయే కాంపాక్ట్ ఫోన్‌తో పాటు ఫోల్డబుల్ ఫోన్‌ను ఈ నెలలోనే లాంచ్ చేయనుంది. వివో ఎక్స్ ఫోల్డ్ 5, వివో ఎక్స్200 ఎఫ్ఈ పేర్లతో రెండు కొత్త మొబైల్ ఫోన్‌లను తీసుకురానుంది. వీటిని ఇప్పటికే చైనాలో విడుదల చేయగా.. ఈ నెల 14న భారత్‌లో విడుదల చేయనుంది. ఈ ఫోన్‌లు వివో ఇండియా ఈస్టోర్‌లతో పాటు ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులోకి రానున్నాయి.

**వివో ఎక్స్ 200 ఎఫ్ఈ**

ఈ ఫోన్ 6.31 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లేతో రానుంది. Zeisssతో అభివృద్ధి చేసిన 50 ఎంపీ మెయిన్ సెన్సర్, 50 ఎంపీ టెలిఫొటో సెన్సర్, 8





ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. దీనిలో మీడియాటెక్ 9300+ ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15తో కూడిన ఫన్‌టచ్ ఓఎస్ 15తో పనిచేస్తుంది. 6,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 90W ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం ఉండబోతోంది. ఇది అంబర్ ఎల్లో, ఫ్రాస్ట్ బ్లూ, లక్స్ గ్రే రంగుల్లో లభిస్తుంది. ధర, ఇతర వివరాలు విడుదల సమయంలో వెల్లడికానున్నాయి.

**వివో ఎక్స్ ఫోల్డ్ 5**

వివో నుంచి ఈ ఏడాది ఫోల్డ్‌బుల్ ఫోన్ రానుంది. అదే వివో ఎక్స్‌ఫోల్డ్ 5. ఇందులో వెనుకవైపు Zeissbacked ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ ఇచ్చారు. ఇందులో 50 మెగాపిక్సెల్ సోనీ ఐఎంఎక్స్921 ప్రధాన కెమెరా ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ రాబోతోంది. 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్882 టెలిఫొటో షూటర్‌తో వస్తుంది. 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 80W ఫాస్ట్ వైర్డ్ చార్జింగ్ సదుపాయం ఉంటుంది. టైటానియం గ్రే, వైట్, గ్రీన్ కలర్‌ల్లో రానుంది.

# ఐటీలోనే జీతాలెక్కువ..
# ఈ నగరాల్లో వేగంగా వేతనాల పెంపు


ఎన్ని విస్తృత రంగాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఐటీకి ఉండే క్రేజ్ మాత్రం ప్రత్యేకమే. కొత్త టెక్నాలజీ, హై డిమాండ్‌తో పాటు ఆకర్షణీయ సదుపాయాలు ఉండటంతో చాలా మంది ఈ రంగాన్ని ఎంచుకునేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అంతేకాదు.. వేతన చెల్లింపుల్లోనూ ఐటీనే టాప్‌లో ఉందట. మన దేశంలో ఎక్కువ జీతాలు ఇస్తున్నది ఈ రంగంలోనే అని తాజా సర్వే ఒకటి వెల్లడించింది. దేశవ్యాప్తంగా పలు విభాగాల్లో వేతనాల చెల్లింపులపై జాబ్ సెర్చ్, హైరింగ్ ప్లాట్‌ఫామ్ 'ఇండీడ్ పేమ్యాప్' సర్వే నిర్వహించింది. దాని ప్రకారం.. టెక్ రంగంలో ఫ్రెషర్లు నెలకు రూ.28,600 వరకు అందుకుంటున్నట్లు తేలింది. ఇక, ఐదు నుంచి ఏడేళ్ల అనుభవం కలిగిన టెక్ ఉద్యోగులు దాదాపు రూ.68,900 వరకు వేతనం పొందుతున్నారట. డిజిటల్, ఏఐ ఆధారిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో వేతనాల చెల్లింపులు ఎక్కువగా ఉంటున్నట్లు ఇండీడ్ నివేదిక వెల్లడించింది.ఇక, టెక్ తర్వాత తయారీ, టెలికాం రంగాల్లో ఆకర్షణీయ వేతనాలు ఉన్నట్లు సర్వే తేల్చింది. ఈ రంగాల్లో ఎంట్రీ లెవల్ ఉద్యోగుల జీతాలు నెలకు రూ.28100 నుంచి రూ.28300 వరకు ఉన్నాయి. అదే 58 ఏళ్ల అనుభవం ఉన్న ప్రొఫెషనల్స్ అయితే నెలవారీ



వేతనం రూ.67,700 నుంచి రూ.68,200 వరకు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. విభాగాల పరంగా చూస్తే.. సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, హెచ్‌ఆర్ ఇంజినీరింగ్‌లో ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నెల జీతం రూ.25000 నుంచి రూ.30,500 వరకు ఉంది. 58 ఏళ్ల అనుభవం ఉన్న ప్రొడక్ట్, ప్రాజెక్ట్ మేనేజర్లయితే వారి నెలవారీ వేతనం దాదాపు రూ.85,500 వరకు ఉన్నట్లు సర్వే తెలిపింది. ఇక.. హైదరాబాద్, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో వేతన పెంపు వేగంగా ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా సగటు వేతన పెంపు 15శాతం కంటే ఎక్కువగా ఈ నగరాల్లో ఉద్యోగుల జీతాలు పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. అయితే, జీతాల పెంపు ఉంటున్నప్పటికీ.. చాలా మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సర్వేలో వెల్లడైంది. తమ జీవనవ్యయంతో పోలిస్తే తమకు వస్తున్న ఆదాయం తక్కువేనని 69శాతం మంది ఉద్యోగులు భావిస్తున్నారట. ముఖ్యంగా దిల్లీ, ముంబయి, పుణె, బెంగళూరు నగరాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఈ అసంతృప్తి ఎక్కువగా ఉన్నట్లు సర్వే తేల్చింది. దేశవ్యాప్తంగా 1311 మంది యజమానులు, 2531 మంది ఉద్యోగులను సర్వే చేసి ఇండీడ్ ఈ నివేదిక రూపొందించింది.

# బిజినెస్ BUSINESS

# మళ్లీ టాప్‌లోకి క్రెటా..
## జూన్‌లో అమ్ముడైన టాప్10 కార్లు ఇవే!




ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ హ్యుందాయ్‌కి చెందిన క్రెటా మరోసారి సత్తా చాటింది. జూన్ నెలలో దేశంలో అత్యధికంగా అమ్ముడైన కార్ల జాబితాలో తొలి స్థానం దక్కించుకుంది. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో వరుసగా టాప్ సెల్లింగ్ మోడల్‌గా నిలిచిన ఈ కారు.. మే నెలలో మాత్రం నాలుగో స్థానానికి పరిమితమైంది. జూన్‌లో మళ్లీ పుంజుకొని అగ్రస్థానం దక్కించుకుంది. మరోవైపు ఎస్‌యూవీల విక్రయాల జోరు కొనసాగుతున్న వేళ కూడా మారుతీ సుజుకీకి చెందిన డిజైర్, ఎర్టిగా, స్విఫ్ట్ వంటి సెడాన్, ఎంపీవీ, హ్యాచ్‌బ్యాక్‌లు సత్తా చాటడం విశేషం. జూన్ నెలకు సంబంధించి వెల్లడైన డేటా ప్రకారం.. హ్యుందాయ్‌కి చెందిన క్రెటా 15,786 యూనిట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 15,484 యూనిట్లతో మారుతీ సుజుకీ డిజైర్ రెండో స్థానం దక్కించుకోగా.. అదే కంపెనీకి చెందిన బ్రెజ్జా 14,507 యూనిట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఎర్టిగా (14,151), స్విఫ్ట్ (13,2275) టాప్5లో చోటు దక్కించుకున్నాయి. జూన్ నెలలో అమ్ముడైన టాప్10 కార్లలో మారుతీ సుజుకీకి చెందిన ఆరు మోడళ్లు ఉన్నాయి. టాటా మోటార్స్‌కు చెందినవి రెండు చోటు దక్కించుకున్నాయి. హ్యుందాయ్ మోటార్, మహీంద్రా అండ్ మహీంద్రాకు చెందిన ఒక్కో మోడల్ ఈ జాబితాలో ఉన్నాయి. మొత్తంగా 10 సెల్లింగ్ కార్లలో ఎస్‌యూవీ సెగ్మెంట్‌కు చెందినవి ఆరు మోడళ్లు ఉండగా.. హ్యాచ్‌బ్యాక్ నుంచి 2, ఎంపీవీ కేటగిరీ నుంచి ఒకటి, సెడాన్ సెగ్మెంట్ నుంచి ఒకటి ఉన్నాయి.

**హ్యుందాయ్ క్రెటా -15,786**
**మారుతీ సుజుకీ డిజైర్- 15,484**
**మారుతీ సుజుకీ బ్రెజ్జా - 14,507**
**మారుతీ సుజుకీ ఎర్టిగా - 14,151**
**మారుతీ సుజుకీ స్విఫ్ట్- 13,275**
**మారుతీ సుజుకీ వ్యాగనార్ - 12,930**
**మహీంద్రా స్కార్పియో- 12,740**
**టాటా నెక్సాన్- 11,602**
**టాటా పంచ్- 10,446**
**మారుతీ సుజుకీ ఫ్రాంక్స్- 9,815**

సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
www.samayamdaily.net



## శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ..
# తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 587



ఎడ్జ్‌బాస్టన్: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా భారీ స్కోరు చేసింది. 310/5తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ 587 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269; 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్స్‌లు) డబుల్ సెంచరీ(ఓవర్ నైట్ స్కోరు 114)తో అలరించాడు. ఓవర్ నైట్ స్కోరు 41తో క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా (89; 137 బంతుల్లో 10 ఫోర్లు) సెంచరీ చేసే ఛాన్స్‌ను మిస్ చేసుకున్నాడు. వాషింగ్టన్ సుందర్ (42; 103 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. గిల్, జడేజా ఆరో వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యం (279 బంతుల్లో).. నెలకొల్పారు. గిల్, సుందర్ జోడీ ఏడో వికెట్‌కు 144 పరుగులు (189 బంతుల్లో) జోడించింది. తొలి రోజే యశస్వి జైస్వాల్ (87) అదరగొట్టిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ 3, క్రిస్ వోక్స్ 2, జోష్‌టంగ్ 2, బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, జో రూట్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# తుది జట్టు ఎంపికలో మాకెలాంటి సందేహం లేదు

**: గిల్‌కు యశస్వి మద్దతు**




ఇంగ్లాండ్‌తో రెండో టెస్టుకు ఎంపిక చేసిన భారత తుది జట్టుపై మాజీల నుంచి విమర్శలు వచ్చాయి. సీనియర్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడం, స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను కాదని వాషింగ్టన్ సుందర్‌ను తీసుకోవడం, సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టడం.. ఇందులో కీలక అంశాలు. టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ తీసుకుంటున్న నిర్ణయాలు అయోమయానికి గురిచేసేలా ఉన్నాయనేది వారి వాదన. అయితే, ఈ విషయంలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు యశస్వి జైస్వాల్ మద్దతుగా నిలిచాడు. తుది జట్టు ఎంపికలో తమకు ఎలాంటి కన్‌ఫ్యూజన్ లేదని స్పష్టంచేశాడు. కెప్టెన్‌గా ఉంటూ గిల్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తున్నాడని యశస్వి తెలిపాడు. ''గిల్‌తో కలిసి బ్యాటింగ్ చేయడం బాగుంది. ఇంగ్లాండ్‌పై వరుసగా రెండో శతకం బాదాడు. జట్టు కోసం ఏం చేయాలి? ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే దానిపై స్పష్టతతో ఉంటాడు. అతడిలో కనిపిస్తోన్న ఆత్మవిశ్వాసమే దానికి ప్రత్యక్ష సాక్ష్యం. ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు మేమెప్పుడూ ప్రయత్నిస్తాం. తుది జట్టు విషయంలో ఎలాంటి అయోమయానికి గురయ్యే పరిస్థితే లేదు. ఆ విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఎడ్జ్‌బాస్టన్‌లోనూ నా బ్యాటింగ్‌ను ఆస్వాదించా. ఒక్కో స్పెల్, ఒక్కో సెషన్‌ను బేరీజు వేసుకుంటూ ఆడేందుకు ప్రయత్నిస్తా. ఎక్కడైతే పరుగులు రాబట్టే అవకాశం ఉందని నాకు అనిపిస్తే ఆ ఛాన్స్‌ను అస్సలు వదులుకోను. కొత్త బంతితో ప్రత్యర్థి బౌలర్లు చాలా బాగా బౌలింగ్ చేశారు. ఆ సమయంలో ఎటాకింగ్ చేయడం చాలా కష్టం. ఎప్పుడైతే స్వింగ్ ఆగిందో అప్పుడు షాట్లు కొట్టేందుకు వెళ్లా'' అని జైస్వాల్ వెల్లడించాడు.

*** చేజారినందుకు బాధగానే ఉంది.. కానీ**

''మూడంకెల స్కోరు చేయలేకపోయినందుకు బాధగానే ఉంది. ఆటను ఆస్వాదించాలని కోరుకుంటా. అంతేకానీ, మైలురాళ్ల గురించి పెద్దగా పట్టించుకోను. పొరపాట్ల నుంచి నేర్చుకుంటూ ఆటను ఎంజాయ్ చేస్తా. ఇంగ్లాండ్ బౌలర్లు ఫుల్‌షాట్లు కొట్టేందుకు నన్ను ఎక్కువగా ఊరిస్తారు. వాటిని ఎలా ఆడాలనేది నాకంటూ ఓ ప్రణాళిక ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఆ సమయంలో ఏది మంచిదో దానిని అనుసరిస్తా. తొలి రోజు మేం మంచి స్కోరే చేయగలిగాం. రెండో రోజు కూడా ఇంకొన్ని పరుగులు చేయగలిగితే పట్టు సాధించేందుకు మాకే ఎక్కువ అవకాశం'' అని జైస్వాల్ వెల్లడించాడు. రెండో టెస్టులో యశస్వి 87 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో అత్యధిక పరుగులు చేసిన (87) ఓపెనర్‌గా మాత్రం యశస్వి నిలవడం గమనార్హం. అయితే, మరో పది పరుగులు కొట్టి ఉంటే.. అత్యంత వేగంగా 2000 పరుగుల మార్క్‌ను అందుకొన్న భారత బ్యాటర్‌గా నిలిచేవాడు. యశస్వి 39 ఇన్నింగ్స్‌ల్లో 1990 పరుగులు చేశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో 10 రన్స్ చేసినా చాలు.. రాహుల్ ద్రవిడ్ (40 ఇన్నింగ్స్‌లు), వీరేంద్ర సెహ్వాగ్ (40)తో కలిసి అగ్రస్థానంలో కొనసాగుతాడు.

## ఆ తేడా పట్టించుకోను..
### 'తమ్ముడు'తో నా డ్రీమ్ నెరవేరింది: వర్ష బొల్లమ్మ





'చూసీ చూడంగానే' తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. 'మిడిల్‌క్లాస్ మెలొడీస్'లో సంధ్యగా, 'స్వాతిముత్యం'లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ. 'తమ్ముడు'లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ..

**సవాలు స్వీకరించా..**

''శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు 'జాను' సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి 'తమ్ముడు'లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం''

**శారీరకంగా ఎక్కువ శ్రమ..**

''హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. 'బిగిల్' తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు' టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు''.

**విసిగించేదానిని..**

''సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు.

# సినిమా



## హిందీ సినిమాలు మిస్సవుతున్నా

బాలీవుడ్ నుంచి హాలీవుడ్ కి షిఫ్ట్ అయిన నటి ప్రియాంకా చోప్రా. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో వస్తున్న ఎస్ఎస్ఎంబీ సినిమాలో నటిస్తోందీ భామ. తాజాగా ఇండియా టుడేతో ఇంటర్వ్యూలో.. తాను ఈ సినిమాలో నటిస్తున్నానని చెప్పుకొచ్చింది. 'హెడ్స్ ఆఫ్ స్టేట్' సినిమాను ప్రమోట్ చేస్తున్నప్పుడు చాలా కాలంగా హిందీ చిత్రసీమకు దూరంగా ఉండటం గురించి మాట్లాడింది. తాను హిందీ సినిమాలు మిస్సవుతున్నానని, ఇండియానూ మిస్సవుతున్నానంటూ ఆవేదన వెలిబుచ్చింది. కానీ ప్రస్తుతానికి భారతదేశంలో ఓ సినిమాలో నటిస్తున్నాని ప్రియాంక చోప్రా వెల్లడించింది. రాజమౌళి మహేశ్ లతో ఎస్ఎస్ఎంబి 29లో నటిస్తున్నానని తెలిపింది. ఈ సినిమా విడుదల కోసం నిజంగా చాలా ఉత్సాహంగా ఉన్నట్టు కూడా పేర్కొంది. ఈ సినిమా మెజారిటీ భాగం దట్టమైన అడవుల్లో తెరకెక్కిస్తున్నారు. కెన్యాలోని డీప్ ఫారెస్ట్ లో ఈ సినిమాని చిత్రీకరించాల్సి ఉందని కూడా తెలుస్తోంది. ఇది యాక్షన్ అడ్వెంచర్ డ్రామా కేటగిరీలో అద్భుతాలు చేస్తుందనే టాక్ ఉంది. ఈ మూవీని అన్ని ఇండియన్ లాంగ్వేజెస్ తో పాటు ఇంగ్లీష్ లోనూ విడుదల చేస్తారని తెలుస్తోంది.



## దీపికకు అరుదైన గౌరవం



బాలీవుడ్ నటీమణి దీపికా పదుకొణె అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ఆమెకు అంతర్జాతీయస్థాయి గౌరవం దక్కింది. 'హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026'కు ఎంపికైంది. హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధికారిక ప్రకటనలో దీపిక పేరును అనౌన్స్ చేసింది. మోషన్ పిక్చర్స్ విభాగంలో ఆమె ఈ ఘనతను సొంతం చేసుకుంది. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటి దీపిక కావడం విశేషం. హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా వెల్లడించిన జాబితాలో డెమి మూర్, రాచెల్ మెక్‌ఆడమ్స్, ఎమిలీ బ్లంట్ వంటి హాలీవుడ్ తారలతో పాటు దీపిక పేరు కూడా ఉంది. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్‌స్టార్ 2026కు 35 మంది ప్రతిభావంతులను ఎంపిక చేసినట్లు ఛాంబర్ తెలిపింది. వినోదరంగంలో గణనీయమైన కృషి చేసినందుకు గాను వీళ్లను ఎంపిక చేసినట్లు వెల్లడించింది. ప్రతి సంవత్సరం వందలాది నామినేషన్ల నుంచి అత్యుత్తములను ఎంపిక చేస్తారు. ఈ ఏడాది ఎంపికైన వారిలో స్పోర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్, టీవీ, థియేటర్, సంగీతం, సినిమా ఇలా ఐదు విభాగాల నుంచి ప్రతిభావంతులున్నారు. నటనతోనే కాకుండా తన స్పీచ్‌లతోనూ దీపికా పదుకొణె ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా ఆమెకు సిని ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు.

## అసహ్యంగా చూపించారు

తమిళంలో సూర్య హీరోగా నటించిన గజిని సినిమా సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్ గా ఆసిన్ నటించింది. రెండో హీరోయిన్ గా నయనతార చేసింది. ఈ మూవీలో ఆమె ఒక మెడికల్ స్టూడెంట్ గా కనిపించింది. అయితే ఈ పాత్రను తాను ఆశించిన విధంగా చూపలేదని, తన కూడా అతి తక్కువ స్థాయిలో చూపారని ఆమె పేర్కొంది. 'ఆ సినిమాలో నన్ను అసహ్యంగా చూపించారు. ఫొటోలు కూడా చెత్తగా తీశారు. ' తనకు ముందుగా చెప్పినదానికంటే తక్కువ పాత్రలో చూపారని గతాన్ని గుర్తు చేసుకుంది నయన్. తన కెరీర్‌లో అది తప్పుడు నిర్ణయమని తెలిపింది. ఇప్పుడు అది ఒక పాఠం అయిందని చెప్పుకొచ్చింది. నయనతార ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తోంది. ఇటీవల విడుదలైన అధికారిక ప్రకటన వీడియో నయన్ లుక్‌తో పాటు సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పింది.



**కీర్తి సురేష్ తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ దానిని రుజువు చేస్తుంది. తన అద్భుతమైన నటన మరియు తెరపై రూపాంతరం చెందే సామర్థ్యానికి పేరుగాంచిన కీర్తి, అమెజాన్ ప్రైమ్‌లో ఉప్పు కప్పురంబు కోసం కొత్త ప్రమోషనల్ స్టిల్‌లో తన లుక్‌తో మరోసారి మంత్రముగ్ధులను చేస్తుంది.**

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.